"ఇట్టీజ్ డామ్ ఇన్సల్ట్!" — అన్నాను కోపంగా ఫోర్క్, నైఫ్ గాజు పళ్లెంలో శబ్దమయ్యేలా పడేస్తూ.

క్షణంసేపు చుట్టుప్రక్కల టేబిల్స్ వాళ్ళు సంభాషణ ఆపేసి నావైపు చిత్రంగా చూశారు. శివపాదం బిత్తర పోయి, కళ్ళు చికిలిస్తూ చూశాడు నా వైపు గుటకలు మింగుతూ

"సారీ!"—అన్నాను మళ్ళీ నేనే, క్షణంసేపు నా మేనర్స్ మర్చిపోయి ఎక్సయిట్ అయినందుకు

"ఇట్సాల్‌రైట్ మిస్టర్ శర్మా!"— అన్నాడు శివరాం నొచ్చుకుంటున్నట్లు

టేబిల్ మీద పళ్ళాలు తీసేసి, సర్వరు కాఫీ పెట్టేవరకూ దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాను. శివపాదం తెప్ప వెయ్య

కుండా నన్నే చూస్తూ నిటారుగా కూర్చున్నాడు సోఫాలో...ఫన్నీగా వుంది అతన్నా పొజిషన్‌లో చూస్తోంటే.

శివపాదం ఈ వూళ్ళో మా కంపెనీ తరఫున వున్న లోకల్ రిప్రెజెంటేటివ్ ప్రఖ్యాత సినిమా తారల సౌందర్యం ద్విగుణీకృతం చేస్తాయని మేము ప్రకటించి తయారుచేసే సబ్బులు, లోకల్ డిమాండుకు తగినట్లుగా పంపిణీ అయ్యేట్లు చూడడం. వీలయినంతవరకూ ప్రతి సంవత్సరం సేల్స్ టర్న్ ఓవర్ ఈ ప్రాంతంలో పెంచడం అతని కర్తవ్యం...అతను చేసే పనికి కంపెనీ అతనికి నెలనెలా వెయ్యిరూపాయల జీతం ప్లస్ ఇతర బెనిఫిట్సు ఇస్తోంది. దాదాపు పదేళ్ళనుండి కంపెనీ తరఫున పనిచేస్తున్నాడతను

ఈ పదేళ్ళలోనూ అతను ఈ ప్రాంతంలో మా సబ్బు సేల్సు దాదాపు మూడురెట్లు పెంచాడు. అవును! పదేళ్ళలో ఈ ప్రాంతంలో స్టిఫ్ కాంపిటీషన్లో ఖరీదైన సబ్బు అమ్మకాలు మూడురెట్లు పెంచడమంటే అంత తేలికైన పని కాదు ఏరియా రిప్రజెంటెటివ్ ఎంతో సామర్థ్యంతో మెళకువగా పనిచేస్తేగాని అలాంటి ఫలితాలు రావు...కాని గత ఆర్నెల్లనుండి మా సేల్సు దాదాపు సగానికి పడిపోయాయి

దానికి కారణం శివపాదం అసమర్థత కాదని తెలుసు. ఈ ప్రాంతంలో క్రొత్తగా స్థాపించబడిన సబ్బుల కంపెనీ ఒకటి అతి చవగ్గా క్వాలిటీ సబ్బుల్ని అమ్ముతోంది...దాదాపు సమానమైన క్వాలిటీతో తక్కువ ధరలో వున్న సబ్బు మార్కెట్‌లోకి వచ్చేసరికి అధిక ధరల్లో అల్లాడుతున్న ప్రజలు దాన్ని ఆదరించడంలో ఆశ్చర్యం లేదు.

అంచేతే పరిస్థితిని పరిశీలించి, ఈ లోకల్ కంపెనీ సేల్సు దెబ్బకొట్టి మా సేల్సు ఎలా పెంచాలో స్ట్రాటజీ రూపొందించడానికి, ఆన్ ది స్పాట్ రిపోర్ట్ కోసం బొంబాయినుండి నన్ను పంపింది కంపెనీ. హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో నేను నేర్చుకొన్న పాఠాలు ఎలా అమలులో పెట్టించాలో కంపెనీకి తెలుసు మరి.

"ఓకే క్వాలిటీ సబ్బును ... అంత చవగ్గా అమ్ముతూంటే నష్టం రాకుండా ఎలా వుంటుంది వాళ్ళకి? ఏదో ఒకరోజు ధరను పెంచాలి. అప్పుడు ప్రజలు మళ్ళీ మన సబ్బునే కొనడం ప్రారంభిస్తారు"—అన్నాడు శివపాదం.

"బిజినెస్ ఎకనామిక్స్"—అన్నాను సమాధానంగా నవ్వుతూ. శివపాదం ఆశ్చర్యంగా చూశాడు.

"అవును! మామూలుగా అయితే వాళ్ళకు నష్టంరావాలి. కాని ఓ విషయం మరిచిపోతున్నారు మీరు. వాళ్ళది చిన్న ప్రొడక్షన్ యూనిట్! లిమిటెడ్ క్వాంటిటీలో లోకల్‌గా తయారుచేస్తున్నారు.

ఉత్పత్తి ఖర్చు దాదాపు వాళ్ళకీ మనకీ సమానంగానే వున్నా, మనకన్నా వాళ్లకు ఓవర్ హెడ్స్ —అంటే...ఉత్పత్తేతర ఖర్చులు తగ్గుతాయి. వాళ్ళు ఆపరేట్ చేసే ప్రాంతం చిన్నది కాబట్టి పెద్దగా అడ్వర్టయిజ్‌మెంట్ ఖర్చులు, ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు వుండవు పైగా స్మాల్ స్కేల్ యూనిట్ కాబట్టి...బాంక్‌లోన్ చీప్‌గా వస్తుంది—" చటుక్కున చెప్పడం ఆపేశాను.

నా కళ్ళు అప్పుడే రెస్టారెంట్‌లోకి అడుగుపెట్టిన జంటమీద నిలిచిపోయి నయ్ - జెన్నీ - యస్ జెన్నీ - సందేహంలేదు కాపర్ కలర్ జుట్టు భుజం దాకా వ్రేలాడుతూ - తెల్లని శరీర చ్ఛాయ - దాదాపు అయిదున్నరడుగుల పొడవు - చెక్కినట్లుండే 'స్లాన్' ముఖ లక్షణాలు - పెద్ద కాఫీరంగు కళ్ళు - వెడల్పయిన నిండయిన పెదిమలు — మైగాడ్ - షి యీజ్ జెన్నీ ఫర్!

నిముషంపాటు రెప్పవెయ్యకుండా జెన్నీ వైపే చూస్తూ వుండిపోయాను. ప్రక్కన ఎవరో? భర్తేమో! అతను భారతీయుడులానేవున్నాడు. ఈ ప్రాంతం వాడిలా లేదు ఉత్తర భారతీయుడిలా వున్నాడు ఇండియన్స్ అంటే పురుగుల్లా భావించే జెన్ని పెళ్ళిచేసుకొందా? జెన్ని అతని ముఖంమీద తల ఆన్చి నడుస్తూ, నవ్వుతో ఏదో చెబుతుంది. అతను గంభీరంగా తల వూపుతూ, ఆమె నడుం చుట్టూ చెయ్యివేసి మూల టేబుల్ దగ్గరకు నడిపించుకెళుతున్నాడు

ఎందుకో గుండెల్లో ఎవరో కెలికినట్లనిపించింది. బాధో, ఆయాసమో తెలియదు. జెన్నిఫర్ మీద ప్రేమ తప్ప, మరే భావాన్నీ పోల్చుకోలేను — చిత్రమైన ఉద్వేగం మొదలయింది. శివపాదం నేను సంభాషణ ఆపి అటే చూడ్డం చూసి, జెన్నీని, నన్ను మార్చి మార్చి చూసి గుటకలు మింగుతూ కూర్చున్నాడు — నేను తల దించుకొని సుగర్ బౌల్ ముందుకు లాక్కున్నాను ఒక్క క్షణం —చేతిలో స్పూన్ వణికి సుగర్ టేబిల్ అంతా పడింది.

"సారీ" — అన్నాను అపోలజిటిక్‌గా

శివపాదం మాట్లాడలేదు ఇబ్బందిగా సోఫాలో అటూ ఇటూ కదిలాడు. ఇక ఆ రోజుకు ఏమీ బిజినెస్ మాట్లాడలేనని పించింది. గుండెలు జెన్నీ, జెన్నీ అంటూ స్పందిస్తున్నాయి. రేపు ఉదయం మాట్లాడతానని, ప్రస్తుతానికి వెళ్ళిపోమని చెప్పి పంపేశాను శివపాదాన్ని.

"ఆర్ యు ఆల్‌రైట్ మిస్టర్ శర్మా? ఈజ్ దేర్ ఎనీ థింగ్ ఐ కెన్ డూ ఫర్ యు"—అంటున్నాడు శివపాదం- నా పరిస్థితి అర్థంకాక

"నో - నో - నథింగ్ -థాంక్యూ" —అన్నాను.

హడావిడిగా, ఎవరో తరుముతున్నట్లు

బయటికి వెళ్ళిపోయాడు శివప్రసాదం. జేబులు తడుముకొని సిగరెట్ తీసి వెలి గించాను రెండు మూడుసార్లు మంట అడ్జెస్ట్ చేస్తేగాని సిగరెట్ అంటుకోలేదు. గుండెలనిండా పొగపీల్చి నన్నగావదుల్తూ వాళ్లకేసి చూశాను

ఇద్దరూ నవ్వుతూ కబుర్లు చెప్పు కొంటూ ఫ్రూట్‌సలాడ్ తింటున్నారు జెన్నీ వెనక భాగం నన్ను వెక్కిరించి నట్లు కనిపిస్తోంది - లక్కీ గై! అను కొన్నాను మనసులోనే అతని అదృష్టానికి ఈర్ష్యపడుతూ

ఈ అయిదేళ్ళలో జెన్నీ ఏమీ మారలేదు శారీరకంగా - ప్రసిడెన్సీలో - అప్పట్లో ఆమె అంటంచూసి పిచ్చెక్కని స్టూడెంట్ లేడు - అఫ్‌కోర్స్! వాళ్ళలో నేనూ ఒకణ్ణనుకోండి ప్రెసిడెన్సీ కాలేజి మేట్ స్టూడెంట్స్ అందర్నీ ప్రిన్సెస్ ఆఫ్ ప్రెసిడెన్సీ అనీ మద్రాను విద్యార్థి లోకం అంటే, మేమంతా ప్రిన్సెస్ ఆఫ్ ప్రెసిడెన్సీ అని జెన్నీని అనేవాళ్ళం— నిజమే-ఆమె ఆంగ్లో ఇండియన్ బ్యూటీ ముందు, భారతీయ యువతులంతా సూర్యుడిముందు దీవిటీల్లా అనిపించే వాళ్లు

జెన్నీ ఇండియన్ బాయ్స్ ఎవరితోటీ మాట్లాడేదికాదు అసలు వాళ్ళవో మనుషుల్లా గుర్తించినట్లు అవుపించేదికాదు ఎప్పుడూ మాతో చదివే ముగ్గురు ఆస్ట్రేలియన్స్‌లోనూ, ఆంగ్లోఇండియన్ బాయ్స్‌లో మాత్రమే చనువుగా తిరిగేది. —అందువేతే జెన్నీతో నా పరిచయం. ఆమెతో స్నేహం నేనెప్పుడూ ఓ అదృష్టంలా, జీవితంతో మరపురాని ఘట్టంలా భావిస్తాను,

అదీ నాకు 'గిటార్' వాయించడంలో వున్న నేర్పువల్ల మాత్రమే – అప్పట్లో సిటీలో నేను గిటార్ మాస్టర్ని - జిమ్ రవిన్, క్లిఫ్ రిచర్డ్ పాటలు గిటారు వాయిస్తూ, గొంతెత్తి పాడే శక్తి నాకే వుండేది - నా పాట రికార్డ్‌చేసి వింటే క్లిఫ్‌రిచర్డ్‌కు, నాకూ ఆట్టే తేడా లేదనే వాళ్లు ఫ్రెండ్సంతాను మరి జెన్నీ, క్లిఫ్ రిచర్డ్ అభిమాని - అలా నాతో పరిచయం - మెల్లి మెల్లి స్నేహం-నాలో ప్రేమ - పాత సంఘటనలు అవన్నీను.

ఆ రోజు నేనిప్పటికీ మరిచిపోలేను . హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో బాచ్‌లర్ క్లాసుకు సీటు వచ్చింది మరో నెల రోజుల్లో అమెరికాకి ఎగిరిపోవాలి ... నాలో దాచుకొంటున్న ప్రేమకు ఆనకట్టలు కట్టివుంచడంలో అర్థంలేదనిపించింది

"ఐ లవ్ యు జెన్నీ"—అన్నాను. బీచ్ ఒడ్డున బుహారీలో నాకు సీటు వచ్చిన సంగతి తెలియచేసి

జెన్నీ కాఫీరంగు కళ్లు చిత్రంగా మెరిసాయి...ఒక్క క్షణం నాలో ఆశా పుష్పాలు విచ్చుకోవడం మొదలెట్టాయి.

"సిల్లీ క్లిఫ్! ఐ నెవర్ సస్పెక్టెడ్!"-

అన్నది జెన్నీ...అన్నట్టు చెప్పడం మరిచాను...జెన్నీ నన్నెప్పుడూ నా పేరుతో పిలిచేది కాదు...'క్లిఫ్' అనేది.

మాట్లాడలేదు నేను...ఆమె ముఖం వంకే చూస్తూ వుండిపోయాను నా దీన వదనం చూసి జాలిపడివుంటుంది.

"సారీ క్లిఫ్! ఐయామ్ రియల్లీ సారీ!"—అన్నది చెయ్యి ముందుకు సాచి లాలనగా నా చేతివేళ్ళు తడుతూ.

"నో ఛాన్స్?" – అడిగాను గొంతు పెగిల్చి

జెన్నీ మాట్లాడలేదు. తల అడ్డంగా వూపింది...నెల రోజుల తర్వాత అమెరికా వెళ్ళిపోయాను నేను. తర్వాత నా నా అడ్రసు ఎలా సంపాయించిందో, ఓ ఉత్తరం వ్రాసింది అందులో నన్ను నిరాశపరిచినందుకు క్షమాపణలు చెప్పుకొంటూ, అలా చేయవలసివచ్చినందుకు కారణాలు వ్రాసుకొచ్చింది ఉత్తరమంతా చదివిన తర్వాత, ఆమె మనసులో లేశమంతైనా నామీద ప్రేమ వుండి వుంటుంది. అందుకే శ్రమతీసుకొని నాకు వ్రాసిందనిపించింది

తనకూ నాకూ సాంఘికంగా, మత రీత్యా వున్న అడ్డంకులు ఎత్తిచూపడమే కాకుండా, తనకు భారతీయులు, అందునా హిందువుల ఆచారాలపట్ల, అలవాట్లపట్ల ఎంత విముఖత వున్నది తెలియచేసింది. అందుచేత తను ఏ భారతీయుణ్ణీ పెళ్ళిచేసుకోననీ, విదేశస్థుడి నెవర్నయినా పెళ్ళిచేసుకొని, అతని దేశంలో స్థిరపడిపోదామని వుందని వ్రాసింది... 'సిల్లీ లిటిల్ ఫూల్' అనుకున్నాను ఆమె కారణాలు చదివి

ఆమె కోరిక నెరవేరడానికి పెద్ద సమస్యలేమీ వుండవనిపించింది ఆ

తర్వాత నేను జెస్నీని మరచిపోలేక పోయినా, మళ్లీ కలుసుకోవడం మాత్రం ఇంతవరకూ పడలేదు.

మెల్లిగా లేచినిలబడి జెస్నీ కూర్చున్న టేబిల్ వైపు నడిచాను... అప్పటికే అతను తినడం పూర్తిచేసి సాసర్లో పది రూపాయలనోటు పడేసి, జెస్నీ బుగ్గ మీద చిన్న ముద్దుపెట్టుకొని, బయటికి వెళ్లిపోతున్నాడు...జెస్నీ మాత్రం ఇంకా వయ్యారంగా సలాడ్ తింటూ కూర్చొని వుంది

"హలో జెస్నీ!" అన్నాను ప్రక్కకు వెళ్లి.

తటాలున తలెత్తి చూసింది జెస్నీ... క్షణంపాటు ఆశ్చర్యం ..ఏదో తెలియని చిత్రమైన భావం కనిపించాయి. ఆ ముఖంలో...ఆ భావంయొక్క స్పష్ట మైన అర్థం నాకు తట్టలేదు.

"హలో క్లిఫ్" - అన్నది జెస్నీ చిన్నగా...నవ్వుతూ...నా గుండెల్లో గంటలు మోగడం ప్రారంభించాయి

ఆ తర్వాత గంటలు క్షణాల్లా గడిచి పోయాయి...పాత జ్ఞాపకాలు, క్లిఫ్ రిచర్డ్ క్రొత్త రికార్డులు, నా ప్రస్తుత ఉద్యోగం. ప్రెసిడెన్సీలో స్పిరిట్ ఎలా తగ్గిపోయిందీ...కానీ, ఏదో తెలియని క్రొత్తదనం...గిల్టీనెస్ ..తప్పుచేస్తున్నా మనే భావన...మా మధ్య వున్నట్టు అని పించసాగింది నాకు. దానికి కారణం ఇదని వేలుపెట్టి చూపించలేను...కాని ఆ ఫీలింగ్ మనసులో ఏ మూలో తడు తోంది

సంభాషణ చటుక్కున ఆవిశ్వాసై పు చిత్రంగా చూసింది. "ఆర్ యు...?" ఆమె ప్రశ్న మధ్యలోనే ఆపింది.

చిన్నగా నవ్వాను నేను - ఆ ప్రశ్నే మిటో నాకు తెలుసు - తలూపాను ఔ నన్నట్లు - "ఒకబ్బాయి - పోయిన నెల్లోనే రెండో ఏడు వచ్చింది" - అన్నాను.

ఎందుకో జెస్నీ ముఖంమీద సన్నని నీడ కదలినట్లనిపించింది. "ఆర్ యు .. ?" అన్నాను నేను ప్రశ్నార్థకంగా.

జెస్నీ ముఖంలో క్షణంపాటు తట పటాయింపు కనిపించింది...ఔనన్నట్లు తల వూపింది " నువ్వొచ్చేముందే వెళ్ళి పోయారు.. ఢిల్లీకి వెళ్ళే ప్లేన్ మిస్ అయిపోతుందేమోనని హడావిడిగా వెళ్ళి పోయారు హి యీజ్ ది ప్రొడక్షన్ మేనేజర్ ఆఫ్ లూకాస్ అండ్ మార్టిన్" —అన్నది.

ఆ కంపెనీ పేరు ఎక్కడా విన్నట్లు గుర్తులేదు. - అదే అన్నాను - నవ్వింది ... "అవును ... క్రొత్తగా పెట్టారు కంపెనీ"...ఆయన డాడీయే దానిమానే జింగ్ డైరెక్టర్...మిస్టర్ హేమ్‌చంద్... అదే నా హస్‌బెండ్ కూడా స్టేట్స్ రిటర్న్డ్ కెమికల్ టెక్నాలజీ చేశారు, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో_"

ఆశ్చర్యంగా చూశాను – హేమ్ చంద్...అంటే అతను భారతీయుడు అయివుండాలి నా ఆలోచనను కనిపెట్టి నట్లు చిన్నగా నవ్వింది జెన్నీ

"ఐ నో...ఈ అయిదేళ్ళలో నేనూ చాలా మారాను ...అభిప్రాయాలు మారాయి...పరిస్థితులు మారాయి –ఒక ప్పటి నా ఆలోచనలు తలచుకొంటే సిగ్గు అనిపిస్తోంటుంది" – అన్నది. ఎందుకో ఆమె గొంతులో దిగులు కనిపించిందని పించింది.

నాకూ దిగులనిపించింది... ప్చ్ .

* * *

ఆర్నెల్ల తర్వాత ఢిల్లీ వెళ్లాను బిజి నెస్ ట్రావ్ మీద ..సాయంత్రం పూట కాసేపు ఖుషీ చేద్దామని బసంత్ బార్లోకి నడిచాను...ఓపెనెయిర్ బార్ అది. గార్డెన్‌లో ఓ మూల కూర్చొని స్కాచ్ విస్కీ పీలుస్తూ కనిపించాడు హేమ్ చంద్...అదే...జెన్నీ భర్త.

నవ్వుతూ అతని ముందుకెళ్ళి నిల బడ్డాను. "హలో మిస్టర్ హేమ్‌చంద్" –అన్నాను అతను నా వైపు సాలోచ నగా చూశాడు. స్కాచ్ తను కాస్త ఎక్కువయినట్లు అతని ముఖం చూస్తేనే తెలుస్తోంది.

"సారీ ఫ్రెండ్! నా పేరు హేమ్ చంద్ కాదు''—అన్నాడతను నవ్వుతూ.

ఆశ్చర్యంగా చూశాను...విస్కీ మత్తు బాగా తలకెక్కివుండాలి అతనికి. "ఐ యామ్ శర్మా...నేనూ జెన్నీ ప్రెసిడెన్సీలో కలిసి చదువుకొన్నాం" ... అన్నాను.

"సో!" అన్నాడతను.

అతని తలబిరుసుకు క్షణం కోపం వచ్చింది నిగ్రహించుకొన్నాను "ఈజ్ షి!''—అన్నాను.

"స్టిల్ సారీ ఫ్రెండ్! ఎవరిని గురించి నువ్వు మాట్లాడుతున్నావో అర్థం కావడంలేదు" - అన్నాడతను తల అడ్డంగా ఊపుతూ.

నిమిషంపాటు అతన్ని తేరిపార జూశాను...అతన్ని హేమ్‌చంద్ అని పొరబొడ్డానేమోనని... అతను హేమచందే ...సందేహం లేదు...కారు బాగా గుర్తు

"నాలుగు నెల్లక్రితం నేను పాండిచ్చేరి వచ్చాను" - అన్నాను పెద్దగా... అప్పటికయినా, అతనీ ప్రపంచంలో పడతాడేమోనని

అతని ముఖంలో ఏదో ఆలోచన కదిలింది...కనుబొమలు ముడిపడ్డాయి. "సో ఐ వసీ—" అన్నాడు. అంటూనే పెద్దగా నవ్వడం మొదలెట్టాడు.

"ఓ మై! హౌ ఫన్నీ - " అంటున్నాడు మధ్య మధ్యలో నవ్వాపుకొంటూ విరగబడి నవ్వుతూ......

రక్తం నా ముఖంలోనికి తన్నుకొచ్చింది. పిడికిళ్ళు బిగుసుకొన్నాయి.

"వాటీజ్ సో ఫన్నీ!" - అరిచాను కోపంగా

అతను చటుక్కున నవ్వు ఆపాడు. "సారీ ఫ్రెండ్! యు ఆర్ రైట్ - నాలుగునెల్ల క్రితం నేనూ పాండిచ్చేరి వచ్చాను ...అప్పుడు అక్కడున్న నా రోజులు నాకు కంపెనీ ఇచ్చిన అమ్మాయి పేరు జెన్నీయే...కాదను...కాని షి యీజ్ నాట్ మై వైఫ్...షి యీజ్ ఎ లోకల్ కాల్ గర్ల్...ఆ నాల్రోజులకి నాలుగొందలు చార్జిచేసింది. నా ప్రక్కనుండడం చూసి నా వైఫ్ అనుకొని వుంటావు" ...అంటున్నాడతను

నా తల గిర్రున తిరగడం ప్రారంభించింది. నమ్మలేనట్లు అతని ముఖంలోకి చూస్తూవుండిపోయాను అతను ఆశ్చర్యంగా నా వైపు చూశాడు

"హౌ యు ఆర్ షాక్, ఆర్ సమ్‌థింగ్ —" అంటున్నాడు

"ఫర్‌గెటిట్" - అన్నాను చకచక బయిటికి నడుస్తూ.